# రాళ్ల నెక్లెస్

"జ్యేష్ఠ"

"అమ్మా! తలుపుకి ఏ తాళం వేద్దామే?"

శకుంతల అలంకరణ సరిగా ఉన్నదీ లేనిదీ నిలువుటద్దంలో చూసుకుంటూ అడిగింది. "తాళం ఎందుకు? సినీమాకి ఒదిన రాదుగా! పాపం తలనొప్పి తగ్గనేలేదు. దాన్ని తీసుకెళ్ళకుండా వెళ్లడమూ అనుకున్నాను కాని కాంతమ్మగారికి ఒస్తున్నామని కబురు పంపించాను. మానేస్తే బాగుండదు" అన్నది సుబ్బమ్మ. రామం మహోత్సాహంగా ముందు నడుస్తుండగా సుబ్బమ్మ, శకుంతల గుమ్మందిగారు. సుబ్బమ్మ రెండో పాదం గుమ్మంని కవతల పెట్టిందో లేదో సరస్వతి భళ్లున తలుపేసింది. సుబ్బమ్మ ఉలిక్కిపడి వెనక్కి చూసింది. "నిద్ర పోతుంది కాబోలు" అనుకుంది. సరస్వతి తలుపు గడియవేసి మంచంమీద దభాలున పడి వెక్కి వెక్కి ఏడవసాగింది. ఏడుపుతో నిలువెల్లా కంపించిపోతూంది; తలగడ తడిసిపోతోంది; తలనొప్పి తీవ్రతరమైంది.

సరస్వతికి మధ్యాహ్నంనుంచీ తలనొప్పి వస్తోంది. వాళ్లు సినీమాకి వెళ్తున్నా తను వెళ్లకూడదనుకుంది. కాని సుబ్బమ్మ పరిస్థితిని చూసి ఆమె ఉద్దేశాన్ని ఊహించినందువల్ల, తనని "సినీమాకి వస్తావా?" అని అడిగి తన చేత "తలనొప్పితో ఎలా ఒస్తాననుకున్నారు?" అనిపించుకోలేదని సరస్వతికి ఉక్రోషం వచ్చింది! అందరూ తనని నిర్లక్ష్యంగా చూస్తున్నారని ఏడుపు మొదలు పెట్టింది!

బయట సైకిల్ బెల్ మోగింది. భర్త ఒచ్చాడని గ్రహించి ఏడుపు హెచ్చించింది సరస్వతి. దీర్ఘశ్రుతితో, తీవ్రధ్వనితో రాగాలాపన చేసింది. శాస్త్రి దబదబ తలుపుమీద కొట్టాడు. తలుపు తీసింది.

ఆమె అందమైన ముఖంకన్నీటి చారికలతో అసహ్యంగా తయారైంది. శాస్త్రి నవ్వుతూ "ఏడుపుమొహం" అన్నాడు. సరస్వతి అతని ముఖంలోకి తీవ్రంగా చూసి తిరిగ్గా తడిసిన తలగడా స్థానంలో మరొకటి ఉంచి తలను మెత్తటిదిండులో దూర్చి సన్నగా ఏడవడం మొదలు పెట్టింది. శాస్త్రి చూపిన నిర్లక్ష్యమే ఈ నూతన విలాపానికి హేతువు. శాస్త్రి ఏడుపు మానుతుందేమోనని చూశాడు; కితకితలు పెట్టాడు. నవ్వొస్తున్నా ఏడిచింది సరస్వతి.

శాస్త్రి ఈజీ ఛైరులో పడుకుని కొత్తగా కొన్న 'వుడ్‌హౌస్' నిశ్చింతగా చదవడం మొదలు పెట్టాడు. సరస్వతి తన సత్యాగ్రహం విఫలమైందని గ్రహించింది. అతనేంచేస్తున్నది ఓరకంట చూసింది. అతను ముసిముసినవ్వులు నవ్వుతున్నాడు! సరస్వతి లేచింది. కొంతసేపు అతనిపక్కనే నిలబడింది. శాస్త్రి తలఎత్తి చూడలేదు. గిరుక్కున వెనక్కి తిరిగి విసురుగా పెరట్లోకి నడిచి శుభ్రంగా ముఖం కడుక్కుంది.

ఫ్లాస్కులో కాఫీ కప్పులో పోసి తెచ్చింది. "కాఫీ" అంది. శాస్త్రి కప్పు తీసుకుని చదువుతూనే తాగుతున్నాడు. సరస్వతి ఒక క్షణం సందేహించి వెనక్కి తిరిగింది. శాస్త్రి ఆమె చెయ్యి పట్టుకున్నాడు. సరస్వతి అతని ముఖంలోకి చూస్తూ నిలబడిపోయింది. శాస్త్రి కుర్చీలోంచి లేచి ఆమెను రెండుచేతుల్తోటి అందులో కూర్చోపెట్టాడు. తను పక్కనే ఉన్న స్టూలుమీద కూర్చున్నాడు. "నీలాలకా, ఏల నీ యలుకా!" అన్నాడు.

సరస్వతి మాట్లాడలేదు.

"పలుకరాదటే చిలుకా!" అన్నాడు శాస్త్రి. సరస్వతి ఎంత ప్రయత్నించినా నవ్వకుండా ఉండలేకపోయింది.

శాస్త్రి అడిగాడు "ఏల గాలను లాడిక కన్నీరు కార్చుట?" సరస్వతికి ఏం చెప్పాలో తెలియలేదు. నేలచూపులు చూస్తూ ఉండిపోయింది.

"చెప్పవేం?" శాస్త్రి కంఠంలో కాఠిన్యం కనపడుతోంది. సరస్వతి బెదిరిపోయింది. లేడి కళ్ళతో శాస్త్రి కళ్ళలోకి చూసింది. శాస్త్రికి ఆ ముఖం చూస్తుంటే ముద్దొచ్చింది. లాలనగా ఆమె చెయ్యి తన చేతులోకి తీసుకుని మృదువుగా అడిగాడు. "ఎందుకేడిచిందీ వివరిస్తే వీడుకూడా తోడుగా ఏడవడానికి వీలుండేది కదా!" సరస్వతికి నవ్వాలో ఏడవాలో తెలియలేదు;

"మనం ఇల్లు మారిపోవాలండి" అన్నది సరస్వతి.

"ఏం? పెరట్లో చెట్లమీద వర్షం కురుస్తోందనా?" అన్నాడు.

సరస్వతికి కోపం వచ్చింది. అలా ప్రతీది తేలికగా తీసుకుంటున్నాడు అతను. తనెలాగ అతనికి నచ్చచెప్పడం?

"ఇంత మంచి ఇల్లు మరొకటి దొరుకుతుందా?" అన్నాడు శాస్త్రి. శాస్త్రి దారిలో కొస్తున్నా

> "నాకు రాళ్ల నెక్లెస్ కొనండి. మీరు సెర్జిసూట్లు వేసుకోండి. నాకు సిల్కు చీరలు తెండి. అప్పుడు మీ హోదాకి తగినట్లుంటుంది." గబగబా అనేసింది సరస్వతి. శాస్త్రి నిర్ఘాంతపోయాడు.

# ★ రాళ్ళ నెక్లెస్ ★

డని సరస్వతి సంతోషించింది. "ఉన్నాయిట" అంది.

"ఉంటాయి. కాని ఆరుగురికి సరిపోయే ఇల్లంటే ముప్పై రూపాయలేనా అడుగుతారు. ఈ ఇంటి యజమాని మన బంధువు కనుక ఇరవై ఇస్తే ఊరుకుంటున్నాడు" అన్నాడు శాస్త్రి. "ఇద్దరు మనుషులకోసం ఆరుగురికి సరిపడే ఇల్లెందుకు?" అంది సరస్వతి. శాస్త్రి తెల్లపోయాడు.

"అయితే - వేరే కాపరం - అంటావా" అన్నాడు. "నేనేం మహారాణీని కాను నామాట చెల్లించాల్సి వస్తుందని బెదిరిపోవడానికి." అని విసురుగాపోయి దుప్పటి ముసుగు పెట్టుకుని పడుకుంది. తలనొప్పి కొద్దిగా తగ్గిందేమో నిద్ర పట్టేసింది. శాస్త్రి ఆందోళనగా పచారు చేస్తున్నాడు.

ఒక గంట అలా గడిచాక సరస్వతికి మెలకువ వచ్చింది. చాలా ఆకలిగా ఉంది. వంట ఇంట్లో ఎలకలు రొదచేస్తున్నాయి. లైటు వేయగానే తలో దారిని పరుగెత్తాయి.

శాస్త్రికి భోజనం చెయ్యాలని లేదు. ఆఫీసునుంచి రావడం ఆకలిగానే వచ్చాడు. భార్య మాటలు, చేతలు చూడగానే కడుపు నిండిపోయింది.

"వడ్డించాను. లేవండి" అన్నది సరస్వతి. "ఆకల్లేదు" అన్నాడు శాస్త్రి. అతనికి ఆకలి ఎందుకులేదో గ్రహించిన సరస్వతి "ఇంకెప్పుడూ అలా చెయ్యనులెండి" అన్నది. ఆమెకంఠంలో జీరలు కనపడి తల పైకెత్తాడు శాస్త్రి. సరస్వతి ఏడుస్తోంది. "ఎవరీసరస్వతి!" అనుకున్నాడు శాస్త్రి. "దీని హృదయాన్ని లక్కతో చేసి ఉండాలి దేవుడు!" "నువ్వూ వడ్డించుకో!" అన్నాడు. సరస్వతి బుద్ధిమంతురాలులా కూర్చుంది.

"ఎప్పుడూ లేనిది గ్లాసులు తళతళా మెరుస్తున్నాయేమిటి?" అన్నాడు శాస్త్రి. "ఈవేళ పనిమనిషి రాలేదు." శాస్త్రికి నవ్వొచ్చింది. "అయితే - ఎవరు తోమేరు పీటిని?" "దాసీదాన్ని నేనున్నానుగా" అంది సరస్వతి. "అంతఇష్టం లేకపోతే ఎందుకు తోమేవు?" శాస్త్రి తీవ్రంగా అన్నాడు. "ఎవరిపనులు వాళ్లు చేసుకోడంలో వింతఏముంది?" అంది సరస్వతి.

శాస్త్రి అర్థం చేసుకున్నాడు, అంట్లు తోమవద్దని తనతల్లి చెప్పిందని సరస్వతి ఏడుస్తోందిగాని అంట్లు తోమడం ఇష్టం లేకా, కష్టంఅనీ, కాదు అని. జాలిపడ్డాడు సరస్వతినిచూసి. "రేపు అమ్మతో చెప్తానులే సరస్వతిని అంట్లు తోమడంలాంటి పనులు చెయ్యనివ్వకు. అని" అన్నాడు.

సరస్వతి మొదలు పెట్టింది "మీ జీతం ఎంతండీ?"

"ఎంతయితేనేం?"

"రావమ్మగారు ఆవిడ కొడుకుజీతం మీదానికంటే ఎక్కువంటోంది." శాస్త్రి పకలపడి నవ్వాడు. "అవున్నే! వాడి ఏడాది జీతం నాజీతానికి రెట్టింపు ఉంటుంది" అన్నాడు.

"రావమ్మగారు నెక్లసు చేయించుకుంది మరి!"

సరస్వతికి శాస్త్రి నెక్లస్ చేయించలేదు; నెక్లసేకాదు ఏ నగా చేయించలేదు. అందుచేత నోరుమూసుకుని గబగబా అన్నం తినడం సాగించాడు.

"ఏమండీ నాక్కూడా అలాంటి నెక్లస్ చేయించుకోవాలనుందండీ!"

"మజ్జిగపొయ్"

"చాలాబావుంది. ఎంత శాంతం వహిస్తున్నారు! చెవకకూడదు"


"ఉప్పు"

"మూడుకాసులు చాలు"

"పచ్చడేదీ?"

"అవును. నేవడిగేసరికి ఉండదు. వాళ్లకి వాళ్లకి అయితే ఉంటుంది."


రెండూ వాటర్‌ప్రూఫ్ వాచీలు—
మరియు అవి రోలెక్స్ తయారే



మగవారికి బాగుండేది ట్యూడర్. దాని వాటర్‌ప్రూఫ్ కేసు లోపున్న అతి ఖచ్చితముగ నడచే 17 జూయలుల యంత్రమును దుమ్ము, మలినము మరియు నీటినుండి సురక్షితముగా ఉంచును. బయట వని గల ఆడవారికి ట్యూడర్ ఆయిస్టర్ మేము సిఫార్సు చేస్తాము. ఇది సంవత్సరములతరబడి పనిచేయును.

మా వద్దనున్న అన్ని రకముల ట్యూడర్ వాచీలు వచ్చి చూడండి. రాలేకపోతే మీకు ఉచితముగ క్యాటలాగు పంపుటకు సంతోషిస్తాము.

ట్యూడర్
వాచీలు
జెనీవా, స్విట్జర్లెండ్‌లో
తయారైనవి

దక్షిణ ఇండియాలో ఏకైక డిస్ట్రిబ్యూటరు:
మెస్సర్స్ పి. ఆర్ అండ్ సన్స్ లిమిటెడ్,
మౌంట్ రోడ్, మద్రాసు

R 735

శాసనసభ్యుడొకాయన ఒక షాపువాడికి చాలా బాకీ ఇవ్వ లేలాడు. ఒకరోజున బజార్లో షాపువాడు ఆయనకి తటస్థ పడ్డాడు.

షాపువాడు: "సార్, మీకు మొన్న బిల్లు పంపించాను. అందిందా అండీ".

శాసనసభ్యుడు: "అందింది కాని, మూడుసార్లు పరిశీలిస్తే గాని ఏ బిల్లూ పాస్ చేయడం మాకు అలవాటు లేదోయ్."

"మతిఉంటే మాట్లాడుతున్నావా? పైవా ళ్ళెవరు?"

"కట్టుకున్న పెళ్ళాం అంటే అలాగే ఉంటుంది"

చిదానంద స్వరూపుడు శాస్త్రి!

ఆమె మాటలకి నవ్వేశాడు.

"నేను నిన్ను కట్టుకున్నానా? మావాళ్లు నన్నే నీకు కట్టేశారు"

"అవును. అన్నట్టు నా—మన కట్నం సొమ్ము ఏమైంది?"

"నాన్న అక్క పెళ్లికి చేసిన అప్పు తీర్చేశాడు."

"అది నా డబ్బు."

"ఏ అమ్మాయ్! ఆ డబ్బు ఇక నీదెలా అవుతుంది? డబ్బిచ్చేస్తే నన్నొదిలేస్తావా?" సరస్వతి తల దించుకొని మెత్తగా నవ్వుతూంది.

"నీ డబ్బూ కావాలి, నీ 'పీడా' కావా లంటే ఎలా?" అన్నాడు.

"ఆ డబ్బొద్దులెండి. ఇప్పుడు మీ సంపా దన ఏం చేస్తున్నారు? అదంతా నాది. తెలుసా?"

"అందులో సగమే నీది."

"అదిల్లా పడెయ్యండి. నెలనెలా నా డబ్బు నాకియ్యండి. ఆ డబ్బంతా పెడితే వది నెక్లెసు లొచ్చేవి"

"పిచ్చిపిల్లకి లెక్కలు కూడా వచ్చున్న మాట!"

"మనం వేరే ఉంటే ఆ డబ్బు మిగులు తుంది" అంది సరస్వతి.

శాస్త్రి వివరించాడు: "నాన్న కొచ్చే జీతం వంద లోపు.. రామం చదువు, శకుం తల పెళ్ళి, అమ్మకి మందులూ, అందరికీ తిండి, ఎన్నింటికి సరిపోతుంది చెప్పు? శకుంతల పెళ్లి అవనీ తరవాత వేరే ఉందాం. నీకుమాత్రం ఒక్కర్తివీ ఉంటే ఏం తోస్తుంది? నేను రోజులో సగం వీధిలోనే ఉంటాను కదా..." ఇంత లెక్చరూ సర స్వతి మంచి పిల్లలాగే వింది. శాస్త్రి చేతులు కడుక్కుంటూంటే "నాకు వేరే ఉండాలనే ఉంది" అంది. శాస్త్రి తెల్ల పోయాడు.

"సినీమా ఏం బాగులేదు. ఒదిన మంచి పని చేసింది" అంటూ రామం వచ్చాడు.

*          *          *

"బీచి కొస్తావే సరస్వతీ?" శాస్త్రి అడి గాడు. సరస్వతి వస్తానంది. "రామం బీచికి పోదాం బట్టలు వేసుకో" అన్నాడు శాస్త్రి. సరస్వతి తన పెట్లో ఉన్న వాసన నూనె ఆప్యాయంగా వాడి జుత్తుకిరాసి అతి శ్రమతో సూర్యకిరణాలకన్నా తిన్నగా ఉండే పాపిడి తీసింది. అదంతా ఎంతో ఆనందంతో చూస్తున్నాడు శాస్త్రి.

బీచిలో ఓ చోట జేబురుమాలు పరిచి దానిమీద కూర్చున్నాడు శాస్త్రి. రామం దూరంగాపోయి పిచ్చిగూళ్ల నిర్మాణంలో మునిగిపోయాడు......

..."రామం ఇంజనీరు అవుతాడు" సర స్వతి వాణ్ణిచూస్తూ అంది. సముద్రాన్ని చూస్తూన్న శాస్త్రి అటు చూసి నవ్వి, "నాన్న చదివించక్కర్లేదూ!" అన్నాడు. సరస్వతి ఆలోచనలో పడింది: "ఆ ఖర్చు మీరు భరించండి" అంది. "మనిద్దరం వేరే ఉండాలంటావు..." అన్నాడు శాస్త్రి.

"రామాన్ని మనతో తీసుకుపోదాం" అంది సరస్వతి.

ఒక కొంకిరంగు అమ్మాయి తన రాళ్ల నెక్ల సును వీలైనంత 'ఎక్స్పోజ్' చేస్తూ కనిపిం చింది. వయ్యారంగానడవాలని ఆఅమ్మాయి పడే శ్రమచూసి శాస్త్రి నవ్వేడు. "ఆభర ణాలు అందానికి దోహదంచేయకపోయినా ఆత్మవిశ్వాసాన్ని అధికంగా పెంచుతాయి. నేను కాలేజీలో చేరిన కొత్తలో అందరూ నన్నుచూసి హేళనగా నవ్వుతున్నారను కునేవాణ్ణి. మావయ్య ఈవాచీ కొనిచ్చాడు. దాంతో రొమ్మువిరుచుకు నడవడం అవీ అలవాటయ్యాయి" అన్నాడు. "ఆడవాళ్లకీ అంతేకదూ!" అని అడిగింది సరస్వతి. "అవును." పరధ్యానంగా అన్నాడు శాస్త్రి. "అయితే నాకు రాళ్ల నెక్లెస్ కొనండి. మీరు సెర్జికూట్లు వేసుకోండి. నాకు సిల్కు చీరలు తెండి. అప్పుడు మీ హోదాకి తగి నట్టుంటుంది." గబగబా అనేసింది. శాస్త్రి నిర్ఘాంతపోయాడు.

"ఇక లేద్దామా?" అన్నాడు. 'రామం రారా!" అని పిలిచాడు.

రామం అప్పుడే నాలుగుగూళ్లు కట్టే శాడు. అయిదోది నిర్మాణంలో ఉంది. పాదంమీద తడిఇసకపోసి మెత్తుతున్నాడు. అన్నయ్యకేకవిని తొందరగా నిలబడి పరు గెత్తాడు. గూడు కూలిపోయింది. వెనక్కి చూసి బట్టలు దులుపుకుంటూ ముందుకు పరుగెత్తాడు.

తండ్రితో ఆ విషయం ఎలా చెప్పడమా అని ఆలోచిస్తున్నాడు శాస్త్రి. ఆయన ఆఫీసునుండి రాగానే చెప్పేద్దామను కున్నాడు. కాని ఆయన అలిసిపోయిన ముఖాన్ని చూసేక నోరు మెదపలేక పోయాడు. "శాస్త్రీ! ఆఫీసుపనిమీద ఒక టెలిగ్రాం ఇవ్వాలి వెళ్లలేను; నువ్విచ్చిరా నాయనా" అన్నాడాయన. శాస్త్రి టెలి గ్రాంఇచ్చి పార్కులోకిపోయి కూర్చు న్నాడు.

అతని చుట్టుపక్కల ఎవరూ లేరు, పైన మెర్కురీలైటుచుట్టూ భజనచేసే పురుగులు తప్ప. ఏడుపు ముంచుకొచ్చింది. అసలు ఆ వయస్సులో ఉద్యోగం చేయనివ్వడమే సిగ్గుచేటు; పైగా ఆయన దగ్గర్నుంచి వెళ్లి పోవడమా...? వెళ్లకూడదు అన్నాడు పళ్లు బిగించి...కాని సరస్వతి ఊరుకోదు.


సుగంధికా
సరస్వతీ తైలము

మెదడుకు,చల్లదనముకు,
కన్ను,ముక్కు,చెవి, వ్యా
ధులకు,32 సం॥ నుండి
ప్రపంచమంతటావాడుచున్నారు
ఒకసారివాడినతెలియును
మీ పెద్దడీలర్ల అందరి
వద్ద దొరుకును
ఈష్టున్ మెడికల్ వర్క్సు,
కాకినాడ.
డిస్ట్రిబ్యూటర్లు: సీతారామ్ జనరల్ స్టోర్సు
(ఏజెన్సీస్,) విజయవాడ -1.

వేరే ఉండాలని ఆమె ఆరాటం. ఇల్లంతా నరకం చేసేస్తోంది తన మాట నెగ్గించుకోడానికి. వేరుగా ఉంటే వాళ్ళ జీతంలో చాలా భాగం మిగులుతుందని ఆమె ఊహ! కాని అప్పుడు కూడా నెల నెలా వాళ్ళకి కొంత సొమ్ము ఇస్తూనే ఉండాలని నిర్ణయించుకున్నాడు శాస్త్రి. ఆ రాత్రి భోజనాలయ్యాక ఆ విషయాన్ని గురించి ప్రస్తావించాలనుకున్నాడు.

* * *

కుటుంబం రెండు ముక్కలైన పదిహేను రోజుల వరకు తండ్రికి మొహం చూపించలేక పోయాడు శాస్త్రి. శాస్త్రి బిక్కు బిక్కుమంటూ 'వాళ్ళ' ఇంట్లో అడుగు పెట్టాడు.

"అలా చిక్కిపోతున్నావేమిరా నాయనా" అన్నది తల్లి. ఏం మాట్లాడలేదు శాస్త్రి. "సరస్వతి కులాసాగా ఉందా? అంత పనీ ఒకర్తే చేసుకోవాలి." "ఆ కులాసాగానే ఉంది. నీ ఒంట్లో ఎలా ఉంటోంది? నడుం నొప్పి తగ్గినట్టుందా?" అడిగాడు శాస్త్రి. ఆవిడ కాఫీ కలుపుతోంది. ఆవిడ ఆరోగ్యమే తిన్నగా ఉంటే తనేం అడిగి ఉండేవాడో! శాస్త్రికి తెలియదు.

రామం దూరంగా నిలబడి బిక్క మొహం వేసుకూర్చున్నాడు. వాడికి అన్నయ్య కొత్తవాడై పోయాడు. శాస్త్రి సంచీలోంచి బిస్కట్ల టిన్ను తీసి వాడికిచ్చాడు. 'నాన్నగారికి...' అని రెండు ఓవల్టిన్ టిన్నులు తీసి ఇచ్చాడు సంచీలోంచి రెండు చీరలు తీసి 'నీ కేది కావాలే?' అని శకుంతల నడిగాడు. శకుంతల ఓ చీర చూపించి ఖరీదడిగింది. "నలభై" అన్నాడు శాస్త్రి. "ఒద్దు బాబూ! అంత ఖరీదు నాన్న భరించలేరు" అన్నది శకుంతల.

శాస్త్రి తను ఆ క్షణంలో చచ్చిపోతే బాగుండుననుకున్నాడు. తన డబ్బు వేరు. తన తండ్రి డబ్బు వేరు. తన టూత్ పేస్టు దగ్గర్నుంచీ అడక్కుండా ఉపయోగించుకున్న శకుంతల—ఇలా అయిపోయింది! చిరునవ్వు తెచ్చి పెట్టుకుని "నేనే కొన్నాను. పండుగ పదిహేను రోజుల్లో ఉంది" అన్నాడు.

తండ్రి చెప్పుల చప్పుడు విని శాస్త్రి తల వంచుకున్నాడు.

"శాస్త్రీ! రావడమే లేదేంరా? నేను ఆఫీసునుంచి రావడమే చచ్చి ఒస్తాను. నువ్వు కూడా......" ఆయన కంఠం రుద్ధమైంది. ఆయన ఒచ్చినట్టు ఎలా పసికట్టాడో చిఠాలతో ప్రత్యక్షమయ్యాడు సావుకారు. "అరవై రూపాయలండి ఈ నెల" అని నల్లిలా నిలబడ్డాడు.

శాస్త్రి తండ్రివేపు చూస్తున్నాడు. ఆయన భార్యవేపు చూశాడు. ఆవిడ శాస్త్రి వేపు చూసింది.

'అబ్బాయి దగ్గర ఏమైనా ఉండేమో?" అన్నది సుబ్బమ్మ. 'వాడి దగ్గర ఉందో లేదో. కొత్త సంసారం —" అన్నాడు తండ్రి. శాస్త్రి నోట్లు తీసి సావుకారుకిచ్చాడు.

"మీ రెప్పుడూ ఇబ్బంది పడకండి...వీడింకా సగం బతికేఉన్నాడు" అన్నాడు శాస్త్రి. "భోంచేసి వెళ్దువుగాని..." అన్నది తల్లి. రామం ఆనందంతో గంతులు వేశాడు.

సరస్వతి వండిన తిండి తిని జిహ్వని చంపుకున్న శాస్త్రికి తల్లి వడ్డించగా తిన్నది అమృత తుల్యంగా ఉంది.

శాస్త్రి ఇంటికి వెళ్ళేసరికి తొమ్మిదైంది. సరస్వతి తలుపులు తెరచిఉంచే నిద్రపోతోంది.

శాస్త్రికి గుమ్మంలో ఓ ఊరకుక్క ఎదురైంది.

శాస్త్రి ఆకు చెప్పుల్ని ఛిన్నాభిన్నం చేసి, మెజోళ్ళని చీల్చి చెండాడి తొందర పనిమీద నిష్క్రమిస్తోంది అది.

దానికి పాదుపసులు మాత్రమే చాతవును

అందుకే శాస్త్రి దాన్ని బూటుకాలితో తన్నాడు.

అది అరచింది. సరస్వతి కంగారుగా లేచింది.

వంట ఇంట్లో లైటు వెలుగుతోంది.

సామానుల గదిలో లైటు వెలుగుతోంది.

పెరట్లో పెరటి తలుపు వేసిఉన్నా లైటు వెలుగుతోంది.

కుంపటిమీద పాలు ఎన్ని మార్లు పొంగేయో బొగ్గులు ఆరిపోయాయి; కంపు ప్రబలంగా ఉంది.

"మీరింత ఆలస్యంగా వస్తే ఏలా చచ్చేది!" అన్నది సరస్వతి.

అందుకని ఇలా లైట్లు వెలిగించి, కుంపటి మీద పాలుంచి తలుపులు తెరచి నిద్రపోతారా? ఎంత కరెంటు ఖర్చు? ఇంట్లోకి కుక్క దయచేసింది. మనిషైనా అంతే.." అన్నాడు శాస్త్రి.

సరస్వతి మాట్లాడకుండా వంట ఇంట్లోకి నడిచింది. ఉట్టిమీద గిన్నె తలక్రిందుగా ఉంది. మూలనో ముసలిపిల్లి పవ్వళించి ఉంది.

"ఇలాటివన్నీ అమ్మ జాగ్రత్తగా చూసేది. దీనికి ఏకోశానా జాగ్రత్తనేది లేదు" అనుకున్నాడు శాస్త్రి. సరస్వతి దెబ్బలాడుతుందని కంచం ముందు కూర్చున్నాడు శాస్త్రి. "ఛీ! ఏం బాగులేదు" అని లేచిపోయాడు. సరస్వతి ఏడుపు మొదలు పెట్టింది తీరికగా కూర్చొని.

సరస్వతికి శోకదేవత వరం ఉంది.

కన్నీరు సరస్వతికి విధేయురాలు.

సరస్వతికి ఏడుపులో అన్ని రాగాలూ వచ్చును.

'తనకి వంట చేతకాదు. నిజమే. కాని పదిహేనురోజులనుంచి నోరు మూసుకుతిన్న మనిషికి ఈవాళేం వచ్చింది?'

సరస్వతి ఈ ఆలోచనలో స్థాయి పెంచింది.

ఆడవాళ్ళకి దేవుడిచ్చిన ఆయుధం ఏడుపు.

ఏడుపు శాస్త్రినీ లొంగతీయగలదు.

సరస్వతి కన్నీటిలో శాస్త్రి మనసు కరిగిపోయింది.

సరస్వతి వంట బాగానే చేస్తుందన్నాడు.

సరస్వతి నమ్మనట్లుగా చూసింది.

కాని తను ముందే భోజనం చేశానన్నాడు.

సరస్వతి కోపం వచ్చింది.

ఇంకెప్పుడూ అలా చెయ్యనన్నాడు.

సరస్వతి కన్నీరు స్వయంగా తుడిచాడు.

సరస్వతి అతని కోరిక నిరాకరించలేక తిన్నట్టు తింది.

నెల గడిచింది ఆరోజు తర్వాత.


శాస్త్రి ఇల్లు నరకంలా తయారైంది సరస్వతి యాజమాన్యంలో.

కొత్తగా పార్టీలో చేరిన సభ్యుడు: "తిరోగామి అంటే ఎవరండీ?"

కార్యదర్శి: మనపార్టీ విడిచి విడిచి అవతల పార్టీలో చేరే వాడు తిరోగామి."

సభ్యుడు: "అయితే అవతల పార్టీనుంచి మన పార్టీలోకి వచ్చే వాడు?"

కార్యదర్శి: "పురోగామి."

# ★ రాళ్ళ నెక్లెస్ ★

అక్కడ తండ్రి తను దగ్గరలో లేనందు వల్లనే బెంగతో చిక్కి శల్యమైపోతున్నాడు.

అక్కడ డబ్బు లేదు.

ఇక్కడ సుఖం లేదు.

తిరిగి ఏకకుటుంబంగా ఉండాలని శాస్త్రి కోరిక. సరస్వతి గృహకృత్యాలు కొనసాగించడంలో తన చేతకానితనానికి అజాగ్రత్తకీ చెప్పుదెబ్బలు తినుతున్నా ఒప్పుకుంటుంది కాని అందరూ కలిసి ఉండడానికి ఒప్పుకోదు.

రెండు నెలలు సెలవు పెట్టాడు శాస్త్రి.

సాయంత్రం ఇంటికొచ్చి సరస్వతిని పిలిచాడు. రాళ్ల నెక్లెస్ స్వయంగా ఆమె మెడలో తగిలించాడు.

సరస్వతి ముఖం ఆనందంతో వెలిగిపోయింది. ఆమె అందమైన మెడ నెక్లెస్ కాంతికి మెరిసిపోయింది.

"డబ్బెక్కడిదండీ?" అడిగింది నవ్వుతో. శాస్త్రి సీరియస్‌గా మొహం పెట్టి "మా కంపెనీ సొమ్ము కొట్టేశాను" అని నెమ్మదిగా చెప్పేడు.




ఆంధ్ర ఏజంట్లు: మెసర్సు పి. ఆర్. ట్రేడ్ ఏజెన్సీస్, విజయవాడ.


> చిత్ర నిర్మాత దర్శకునితో: "ఏమిటి, మన హీరో, హీరోయిన్‌లు ప్రేమదృశ్యాల్లో అలా చచ్చుగా నటిస్తున్నారేం?"
>
> దర్శకుడు: "వాళ్ళిద్దరూ కిందటి నెలే పెళ్ళిచేసుకున్నారులెండి."

సరస్వతి నిర్ఘాంతపోయింది. "అలా... ఎందుకు... చేశారు? కొంపతీసి..."

శాస్త్రి నవ్వేడు.

"ఆ కంపెనీలో నన్నడగడానికి నోరెలా వస్తుంది? నాలుగు నెలల క్రితం పడిపోయే కంపెనీని ఒంటిచేత్తో నిలపెట్టిందెవరు?" అన్నాడు గంభీరంగా.

"నాకు భయంగా ఉంది" అన్నది సరస్వతి నెక్లెసును వేళ్లతో సవరిస్తూ.

"నీ క్కావలసిన వస్తువు నీకొచ్చింది. తర్వాత ఏమైతేనేం?" అన్నాడు శాస్త్రి.

సరస్వతి అతని ముఖంలోకి జాలిగా చూసింది.

ఎనిమిది గంటలైంది.

తలుపు తట్టారెవరో. శాస్త్రి మంచం క్రిందదూరి కూర్చున్నాడు. సరస్వతి భయపడుతూ తలుపుతీసింది. శాస్త్రి స్నేహితుడు శంకరం!


శంకరం కుర్చీలో కూర్చొని: "శాస్త్రి గాడు ఏమైనాడు? సినిమాకి వెళ్లుదామన్నాడు" అన్నాడు. శాస్త్రి మంచం క్రిందినుంచి వచ్చాడు. "అదేమిట్రా గాడిదా!" అన్నాడు శంకరం. "కింద డబ్బులు పడిపోయాయిలే" అన్నాడు శాస్త్రి.

శాస్త్రి, శంకరం ఇంగ్లీషులో నెమ్మదిగా మాట్లాడుతున్నారు.

"ఈ ప్లాను జయప్రదం అవుతుందనే నమ్మకం లేదురా. తీరా నువ్వు పోలీసులతో పోతే శ్రీమతి పుట్టింటికి దయచేస్తుందేమో!" అన్నాడు శంకరం.

"ఫరవాలేదు. పుట్టింటికెళ్లినా ఏ ప్రాణం మీద కొచ్చిందనో టెలిగ్రాం ఇచ్చి రప్పించవచ్చు. అసలు వెళ్లదు సిగ్గుచేత. వాళ్లది పల్లెటూరు. అక్కడివాళ్లు ఇతరుల గొడవలంటే ప్రాణంగా చూస్తారు. నా గురించి తరిచి తరిచి అడుగుతారని తెలుసు దానికి" అన్నాడు శాస్త్రి.

బూట్లచప్పుడు విని సరస్వతి ఉలిక్కిపడింది. పోలీసు ఇనస్పెక్టరు ఇంట్లోకి



పిగిలిపోయినవల్ల
పొగమంచు తెరలెల్ల —ఫొటో: ఎస్. కె. విఠల్.

వచ్చాడు. ఓపోలీసు మౌత్ ఆర్గన్ ఊదాడు. (సినీమాల్లో ప్రభువులరాక సూచించేధ్వని). శాస్త్రి నవ్వుతున్నాడు. "ఇటువంటప్పుడు నవ్వేలా ఒస్తుందండీ" అన్నది సరస్వతి. "ఏడిచి ఏంచేస్తాం!" అన్నాడు శాస్త్రి. 'ఉత్తరాలురాస్తూ ఉంటానులే' అని పోలీసులతో నిష్క్రమించాడు శాస్త్రి, శంకరంతోడుగా.

సరస్వతి కూలబడిపోయింది. సిన్సియర్ గా ఏడిచింది. నెక్లస్ తీసి విసురుగా (పరుపు మీదకే) విసిరేసింది. మంచంమీద పడుండి గట్టిగా ఏడవడం మొదలు పెట్టింది. పన్నెండుదాటాక నిద్రపట్టింది సరస్వతికి.

ఎన్నో పీడకల లొచ్చాయి.

ఓ కలలో నెక్లసు పెద్ద మండ్రగబ్బగా మారిపోయింది.

ఆ రోజున రోజూకంటె ముందు తెల్లవారింది. తనెక్కడ లేపుతుందోనని దొంగ గుర్రుపెడుతూ ఆయన కనిపించలేదు మంచంమీద.

సరస్వతి 'స్టౌ' వెలిగించలేదు.

ఏం తోచటంలేదు. తీరికగా ఏడవాలని ఉంది. కాని ఓపికలేదు. అలాగే ఇంటికప్పు వేపు చూస్తూ పడుంది.

రామం మనస్సులో మెదిలాడు. వాడెప్పుడూ తనని వాగిస్తూ ఉండేవాడు.

తనకి తోడుగా శకుంతల ఉండేది. తను కాఫీ కాచకుండా కాఫీ ముందుకొచ్చేది.

తను వాళ్ళతో ఉంటే ఇంత బిక్కుబిక్కుమంటూ ఉండేదా? అక్కడనుంచి వచ్చేయడం పెద్ద పొరపాటు అనుకుంది.

వాళ్లకి తెలుసునో తెలియదో ఆయన జైలు కెళ్లినట్లు. తెలియకపోవడమే మంచిది. కాని తెలియకుండా ఉంటుందా?

తెలుస్తుంది. తననే తిట్టిపోస్తారు.

"నీ నెక్లస్ కోసమే వాడు దొంగతనం చేశాడు" అంటారు.

అనేదేమిటి? నిజం కూడా అదే!

తను దొంగిలించమనలేదు.

కాని నెక్లస్ కోసం గొడవ చేసింది. అంత పట్టుదల ఎందుకొచ్చిందో తనకి!

అందుకే ఇప్పుడు ఏడుస్తోంది.

చేసుకున్నదానికి అనుభవించాలి.

ఒంటిగంట అవుతుంటుంది. 'కీ' ఇవ్వక టైంపీసు ఊరుకుంది.

శంకరం ఒచ్చాడు క్యారీర్ పట్టుకొని. హోటలు నుంచి తెచ్చాడుట పాపం.

శంకరం చెప్పాడు "జైలు కెళ్లేముందు తల్లి తండ్రుల్ని చూడాలనుంది" అన్నాడుట శాస్త్రి. పోలీసులు ఒప్పుకున్నారట.

"పోలీసులు మంచివాళ్లే" అనుకుంది సరస్వతి.

# ★ రాళ్ళ నెక్లెస్ ★

వాళ్ళందరికీ జ్వరాలుట. తను అక్కడికి వెళ్తే. . . .!

ఏ మొహం పెట్టుకుని?

భోజనం చేస్తుంటే శాస్త్రి జ్ఞాపకం వచ్చాడు. ఏడుపు ముంచుకొచ్చింది

సూర్యుడు తిరుగుతున్నాడు. సైకిళ్లు తిరుగుతున్నాయి.

చీకటి పడింది.

ఏడు కాగానే తలుపును మూసింది సరస్వతి పిలిచి సరస్వతి!

నాలుగు రోజులు పోయాక ఉత్తరం వచ్చింది. "నాకు ఆరు నెలలు వేశారు జైలు భోజనం బాగుంది. సెక్లసుకు నా నమస్కారములు. అందరూ క్షేమమని తలుస్తాను" అని.

సరస్వతి భోరున ఏడ్చింది.

ఒకరాత్రి పన్నెండు గంటలకి మెలుకువ వచ్చింది. పక్క వీధిలో ఏదో గోల. "పట్టుకోండి పరుగెత్తండి" అని. దొంగలు పడ్డారు కాబోలు.

సరస్వతికి దడా, వణుకూ పట్టుకున్నాయి. అరగంట గడిచేక ఆ కోలాహలం వాళ్లి వీధిలోకే వచ్చింది. దొంగలు కాదు వాళ్లు. ఆడుకుంటున్న కుర్రవాళ్లు.

మరునాడు బట్టలూ, ముఖ్యమైన వస్తువులు రిక్షాలో వేసుకుని అత్త వారింటికి బయలుదేరింది సరస్వతి. అందరూ మంచాల మీద ఉన్నారు. "రామ్మా! రా కూర్చో." అన్నది అత్తగారు హీన స్వరంతో. రామం కళ్ళు తెరిచి చూసి కళ్లు మూసుకున్నాడు. శకుంతల నిద్రపోతోంది. ముసలాయన పలవరిస్తున్నాడు.

డాక్టరొచ్చి ఏవో మందులిచ్చాడు. శకుంతలకి కాఫీ ఇవ్వచ్చన్నాడు. రామానికి హార్లిక్స్ ఇవ్వమన్నాడు. సుబ్బమ్మ భోజనం చెయ్యవచ్చన్నాడు. ముసలాయన ఓవల్టిన్ మాత్రం తీసుకోవచ్చన్నాడు.

ఎవరి కేది కావాలో అది అమర్చేసరికి సరస్వతి అలసిపోయింది. కాని ఆమె అలసటను లెక్క చేసేస్థితిలో లేదు.

తనని ఆయన ఎందుకు జైలుకెళ్ళిందీ అడిగి తేతనుబాధపడుతుందని సుబ్బమ్మ అడగలేదు.

అసలు ఆ విషయమే ప్రస్తావించలేదు. ఎంత మంచిదో ఆవిడ!

తన ఆరోగ్యం గురించి మాత్రం అడిగింది.

సరస్వతికి అత్తగారంటే భక్తిభావం జనించింది!

శంకరం అక్కడికి వచ్చాడు.

వాళ్ళ కొత్త ఇంటికి వెళ్తే అక్కడ సరస్వతి లేదుట. ఏం జరిగిందోనని తనెంతో కంగారు పడ్డాడుట. సరస్వతి కనపడటం లేదని శాస్త్రికి టెలిగ్రాం ఇచ్చేడుట!

"టెలిగ్రాం ఎందుకిచ్చారు. ఆయ నెంత కంగారుపడతారో" సరస్వతి కన్నీరు కార్చింది.

"శాస్త్రి వస్తానన్నాడు మరి" శంకరం చిన్నపిల్లాడిలా అన్నాడు.


మకరధ్వజం మాత్రలు

సేవించినచో మంచిబలం పుష్టి కలుగును. 1 సీసా రూ 10/-లు వి. పి. రూ. 1-4-0.

డా॥ రత్నం సన్స్ మెడికల్ హాల్

మలకపేట బిల్డింగ్స్ - హైదరాబాద్ 2.


పుట్టింటికి వచ్చిన కూతురు తల్లితో అంటోంది: "అమ్మా! మీ అల్లుడు పట్టి నాస్తికుడైపోతున్నారమ్మా! పాపం పుణ్యం ఏమీ లేవంటారు. మొన్న, 'నరకం అంటూ లేదు, అది మన వాళ్లు ఊరికే ఊహించుకున్నదే' అని నాతో గంటసేపు వాదించారు."

తల్లి అంది: "అలాగుంటే ఇంకా చెప్పవేం? ఆయన చెడిపోతుంటే చూస్తూ ఊరుకుంటామా? ఇక్కడ ఒక నెల రోజులపాటు ఉండమను. ఇద్దరం కలిసి ఆయనచేతే ఒప్పిద్దాం నరకలోకం ఉందో లేదో."

"ఎలా వస్తారు" సరస్వతి అమాయకంగా అడిగింది.

"ఎలా గేమిటి? రైలుమీద" అన్నాడు శంకరం.

ఆరాత్రే వచ్చాడు శాస్త్రి

సరస్వతి అతనిపాదాలమీదపడిపోయింది తెలివితప్పి.

ఏవో ఉపచారాలు చేశారు.

సరస్వతికి కళ్లు తెరవాలని లేదు. చెవులు వింటున్నాయి.


శాస్త్రి సెలవు పెట్టి స్నేహితులఇళ్ల మీద పడ్డాడుట ఆంధ్రలోఉన్న స్నేహితులందర్నీ దర్శించాడుట! వాళ్లు ఎంతో ఇదైపోయి ఇంకా ఉండమన్నారుట. టెలిగ్రాం రాకపోతే ఇంకా అక్కడే నిద్రపోతూ ఉండేవాడుట!

"సరస్వతి ఎప్పుడు వాళ్ళఇంటికెళ్తే అప్పుడు తనకి టెలిగ్రాం ఇవ్వమని శాస్త్రి చెప్పాడు!

ఆ నెక్లసు డబ్బు స్నేహితులు తీర్చిన బాకీలబాపతు సొమ్మట!

"మనఇంటికి పోదాంపద" అన్నాడు శాస్త్రి "నేనుమాత్రం ఇక్కణ్ణుంచి రాను. మీ కం పెనీగారిలో సామానులన్నీ తీసుకొచ్చెయ్యండి" అన్నది సరస్వతి. గడియారం ముల్లు రెండూ పన్నెండుమీద కలుసుకున్నాయి. ★


రూ. 10,000 ఖరీదు చేయగల గడియారాలు ఉచితం



మా నల్ల సిరోజముల నూనె నెం 501 రిజిష్టర్డు వాడినందువలన వెంట్రుకలు మంచి నలుపునొంది అదిమొదలు ఎల్లప్పుడు నల్లగా పెరుగును. రాలిపోయే వెంట్రుకలను తగ్గించి, నిడుపుగాను అందముగాను పెరుగునట్లు చేయును. ఖరీదు ఒకసీసా రు 2-4-0 మూడు సీసాలు (పూర్తికోర్సు) రూ. 5-15-0

ఈ అమోఘమైన నూనెను ప్రచారంలోకి తెచ్చుటకై, మేము ఒక అందమైన ఫ్యాన్సీ చేతిగడియారాన్ని యివ్వదలిచాము. గడియారం అందంగాను, బలంగాను. 15 సం॥లు గ్యారంటీగా వుంటుంది ఇదిగాక, ఒక న్యూగోల్డు వ్రేలి వుంగరంకూడా ఒకసీసా కొన్నవారికి యిస్తాము. 3 సీసాలు కొన్నవారికి 4 ఫ్యాన్సీ చేతిగడియారాలు, 4 న్యూగోల్డు వ్రేలి వుంగరాలు ఉచితంగా యిస్తాము. అంగీకారం కాకున్న ధర వాపసు ఇవ్వబడును. ఇంగ్లీషులోనే వ్రాయండి.

AMRIT PHARMACY. (A. P) NAKODAR. (pb.)